సంస్కారము

వేణుగోపాల శతకము

SL no ~~[illegible]~~ 533

13494

శ్రీరస్తు

శుభమస్తు. అవిఘ్నమస్తు

శ్రీ మదనగోపాలశతకము.

శ్రీకృష్ణ కేశవ చిన్మయానందము
కుందగోవింద వైకుంఠ వాసుదేవ
నారాయణదేవదేవ యనంత
నరసింహవామన గరుడగమన
క్షీరాబ్ధిశయన లక్ష్మీనాథ పుండరీకాక్ష హృషీకేశయాత్మ
రూప, మధుసూదన త్రివిక్రమజనార్దన పురాణపురుష
కౌస్తుభమణి భూషితాంగ
శంఖచక్రగదాఖడ్గ సహితహస్త
పాహిమాం దేవయని మిమ్ము బ్రస్తుతింతు
భూరిమయవాస కోలంకపురనివాస
మదనగోపాల రాధికాహృదయలోల.

సీ. గురుతరగౌతమ గోత్రపవిత్రుండ ప్రథితవంకాయలపాటి
కులుఁడ, వెంకయమంత్రి సాధ్వీమణి కామమాంబాగర్భ
వార్ధిజైవాతృకుండ, గుండు వెంకటరామ కోవిదగురుదత్త

శుద్ధపంచాక్షరీసిద్ధియుతుఁడ, సకలలక్షణలక్ష్య సాహితీని
పుణుండ శైవవైష్ణవసదాచార రతుఁడ
వెంకటాఖ్యుఁడనే జగద్విదితముగను
శతకమొనగూర్తు త్వత్సమర్పితముగాఁగ ॥భూ.

సీ. దండంబు దోర్దండ మండితకోదండ దండంబు భూరిప్రతా
పచండ. దండంబు పాలితార్త స్తుత్యవేదండ దండంబు ముని
వరదానశౌండ, దండంబు దండితాశతనిశాచరకాండ దం
డంబు వైరిరౌద్రప్రకాండ, దండంబు భక్త సంత్రాణ మ
హోద్దండ దండంబు బ్రహ్మాండధరపిచండ
దండమో పాపతిమిగ మార్తాండ నీకు
యనుచు మ్రొక్కెదనను బ్రోవుమయ్య వేగ ॥భూ.

సీ. శరణు జగత్కర్త శరణు జగద్భర్త శరణు జగద్ధర్త శరణు
శరణు, శరణు తాండవలీల శరణు పాండవపాల శరణు పండిత
ఖేల శరణు శరణు, శరణు శంకరపక్ష శరణు కింకరరక్ష శరణు
పంకరుహాక్ష శరణు శరణు, శరణు దయాసార శరణు జయా
ధార శరణు నయాగార శరణు శరణు
శరణు వారణ వారణ శరణు శరణు
శరణు కారణ కారణ శరణు శరణు ॥భూ.

సీ. వీరాయ గోపికాజారాయ రుక్మిణీదారాయ భవభయోత్తా
రణాయ, శూరాయ మునిజనాధారాయ కరుణాప్రచా
రాయ సత్యప్రచారణాయ, ధీరాయ వార్ధిగంభీరాయ సద్గు
ణవారాయ దురితనివారణాయ, స్ఫారాయ ధృతజగద్భా
రాయ నవసుకుమారాయ కృతశత్రుమారణాయ
తేనమో యంచు వినుతించు ధీరమతులు

సిద్ధసామ్రాజ్య లక్ష్మిచేఁ జెలఁగుచుండు ॥భూ.

సీ. ముసిడితుప్పలకు గొప్పంబు దివ్వె నేటికి వట్టిమాత్రికి యొరల్
గట్టనేల, గొడ్డుటోతుకు నొట్టి కొట్టుకాయంబేల మాసక
మ్మకు పైటమాటదేల, అంధురాలికి నిల్వుటద్దమేటికి నవ్వుం
వకునకొయ్యారంపుచానయేల, దొంగముండకు వ్రతో
ద్యోగనిష్ఠలవేల జారకాంతకు సదాచారమేల
క్షుద్రగుణునకు సజ్జనగోష్ఠియేల
మోటకొయ్యకు మృదువైనమాటలేల ॥భూ

సీ. దురితాత్మునకు దేవ గురుపూజనంబేల కర్ణహీనులకు చౌక
టులవేల, వ్యాగరోగకృశునకు హరిచందనంబేల పరమలో
భికిదానపటిమయేల, కర్మబాహ్యునకు గంగాస్నానమేటికి
కామాంధునకు తపఃకాంక్షయేల, తిండిపోతుకునిత్య దేవ
తార్చనలేల వెఱ్ఱివానికి సద్వివేకమేల
మూర్ఖజనునకు సతతప్రమోదకరణ
సాధుసజ్జనగోష్ఠి ప్రసంగమేల ॥భూ.

సీ. కుళ్లుతొత్తుకు గంధ కుసుమాగరులవేల గూదలంజకు జరీ
కోకలేల, మొండికట్టెకు ధర్మములుదెల్పఁగానేల సొట్టవా
నికి నాట్యశోభలేల, అంధురాలికినయ నాంతసంజ్ఞలవేల
బోసిదానికిని తాంబూలమేల, పలుగుదండుపతి భక్తి
మార్గంబేల చెడాగుముండకు నీతిజెప్పనేల
మూర్ఖజనునకు బహుతరామోదకారి
సరసకవితావిచిత్ర వైఖరులవేల ॥భూ.

సీ. గుడిగూల్చి యిటుకలకొట్టుగట్టిన వాఁడు చెట్టుకొట్టుటకు
విక్షేపపడునె, తిన్నయింటికిఘాత పన్నఁజూచిన కూరుఁడ

న్యాపకృతికి భీతాత్ముఁడగునె, చెలుల చుట్టంబుల చెఱిపిన
పాపాత్ముఁడొరుల మాపగ చింతనొందఁగలఁడె, తనవారల
ఱగీడు దలఁచిననిర్దయుండి తరభాధకు సంశయించఁగలఁడె
తల్లిదండ్రులహింసించు దారుణుండు
దుఃఖపడగలఁడే గురుద్రోహమునకు ॥భూ.

సీ. తల్లి చెవుల్ దెంచ దలఁచిన మూర్ఖుండు బినతల్లి చెవి దెంచ
భీతిపడునె, తండ్రినిపస్తుంచితా దిన్న దుర్మతి యాఁకొన్న య
తిథుల కన్నమిడునె, తమ్ములపాలి విత్తమ్ము మ్రింగుఖలుం
డు పగధనంబుల కానపడక యున్నె, తనయులపట్ల మాత్స
ర్య మూను దురాత్ముఁడన్య వైరమునోపమని తలఁచునె
నమ్మువారిని జెఱచు దుర్నయపరుండు
యితరులను బాగు జేయ నూహించగలఁడె ॥భూ.

సీ. పైత్యకంబున రాత్రి భక్షించు చపలుండు యుపవాసములు
నిష్ఠనుండగలఁడె, యిలు వెడలంగ తానలయుమోఁలుగుఁజోతు
తీర్థయాత్రసక్తిఁదిరుగఁగలఁడె, గ్రహణకాలమున ముద్దని
మొదుడనికంటి వేడ్క పాత్రతప్పన్న స విధికిఁజనునె, బావడి
కొకసవ్వయింపాక యివ్వనిలోభి నిత్యాన్నసత్రంబు నిలుపఁ
• తనదుపెండ్లామునటిమి దీర్చనిచదుండు (గలఁడె
దివిరిమరదంగ్రఁ గోడంగ్రఁదీర్చగల్గఁడె ॥భూ.

సీ. పిడికెడుబిచ్చంబు బెట్టజాలనిదాత యుష్టార్థసం సిద్ధులివ్వ
గలఁడె, చేనిగట్టుదాటలేని గుఱ్ఱము వైరిగిరి దుర్గములకు లం
ఘించగలఁడె, యూరఁబంతిభీతి నొందిపారిన బంటు వాడి
బొబ్బాలుల కేటాడఁగలఁడె, కొలుచు నారికిజీతములనొసం
గనివీర యర్థులఁబిలిచి వెయ్యారులిడునె

బట్టుభోగడనినొక పూటబత్తెమిడని
యతినికృష్టుఁడుసత్కృతులంగఁగలఁడె ॥భూ.

సీ. అప్పిచ్చియిమ్మనియడుగునాతఁడధర్ముఁడగదొబ్బు నాతఁడు
తగవుపెద్ద, అడ్డుండి తప్పించు మనువాఁడుకఠినుండు తం
టాలుపెట్టునాతండుసాధు, వెరువిచ్చియడిగిన నరుఁడుదు
ర్మార్గుఁడు నమ్మిఁతుతిన్న వాఁడార్యవరుఁడు, దాచయిచ్చిన
సొమ్ము దలఁచువాఁడవివేకి లేదుపొమ్మనువాఁడు వేదవేత్త
యనుచుతీర్పులు చేసినయట్టిమూఢు
లంతకన్నను గుణవంతులవనిలోన ॥భూ.

సీ. తనదుదరిద్రత్వమునకు నేడ్వఁగనేల యితరసంపద తాస
హించలేక, తనయాలు రంభబోయినఁ గృశింపఁగనేల తా
నన్యసతి పొందుమాన లేక, తనదుశత్రులసాధ్యులని చింత
వడనేల యొరులమాపంగఁ దానుడుగలేక, తనపుత్రులవ
గుణులని మొత్తుకోనేల యొకరిబిడ్డలనీతి కోర్వలేక
యెఱుగనేరని మూఢులకేమిజెప్ప
దీనికిఫలంబు మీఁదనుగానవచ్చు ॥భూ.

సీ. తనతాతనిరతాన్నదాతయంచననేలముసలామెయూళ్ళంట
ముష్టియెత్త, తనతండ్రిగారు సద్వ్రత నిష్ఠుఁడ్వననేల తల్లి
బలెజారవర్తనలుసేయ, తనదుభార్యను వరగుణవతియననేల
కూతురుతలవంపు రీతిఁ కువ, తనవారలంత సద్ధర్మాత్ముల
ననేల చెల్లెళ్ళుచౌర్యముల్ సేయుచున్న
తానుతీర్పరినని యభిమానమేల
కొడుకుయొకమూలఁ దెరవాట్లుగొట్టుచున్న ॥భూ.

సీ. అప్పుబుచ్చుకొనిలేదను మొండికొయ్యకుపత్రంబుచించుకో

భారమగునె. గురుజనద్రవ్యాపహారణశీలున కన్యధనము హరింప సంతాపమగునె, తల్లిదండ్రులను బాధల బెట్టుక్రూర చిత్తునకు బాంధవపీడ దోషమగునె, పాలించుప్రభువు కపాయమొందు దురాత్మునకుమిత్రఘాతయన్యాయమగునె

తనయుపత్నిని రమియించు దారుణునకు
పరసతీసంగమాసక్తిపాపమగునె ॥భూ.

సీ. పుత్రిక కీనల్లుబూనఁ బెట్టినమామగారల్లునకు రత్నహార మిడునె, పెనిమిటి కేకూడుఁ బెట్టనియిల్లాలు శ్రితబంధులకు విందు సేయఁగలదె, తనతల్లిపట్లనెత్తిన మూర్ఖుబింతల్లి సూజ్ఞాతి మల్లగలఁడె, తమ్మునకే కీడు తలఁచెడి పాపాత్ముఁ డొకరి బాగుకు చింత యుంచగలఁడె

యిట్టిదుర్మార్గవర్తుల కెవరుచెప్పఁ
గలరుయమరాజు గొకఁడుదక్కంగజగతి ॥భూ.

సీ. తల్లినివేరుంచితమ్ములవిడఁదోలి అక్కచెల్లెళ్ల సొమ్ములపహరించి, బంధువులనుతృణప్రాయంబుగానెంచి యొరులమాపఁగ మదినూహఁజేసి, తనకన్నఁదెలిసిన జనుఁడెవ్వఁడనికొర్వి యించుకంతయు ధర్మమెఱుఁగకుండి, లోపలబహువిధాలోచనంబులుజేసి పైకినీతులు పెక్కుబలుకుచుండి

బుధులకొకకీడు సేయంగఁబూనఁజూచు
నిట్టిపురుషాధముని జన్మమెందుకొఱకు భూ.

సీ. పరజనద్రవ్యాపహరణవ్వమొక్కటి అన్యసతీసంగమాప్తి యొకటి, పితృమాతృసద్భక్తి విముఖవ్వమొక్కటి పుత్రహితజన పరిత్యాగమొకటి, సాధుసజ్జనబంధు జనదూష్యమొక్కటి స్వామినిందాపరభావమొకటి, వివిధపండితవర్గ

విద్వేషమొక్కటి మిత్రఘాతృత్వ ప్రమేయమొకటి
యిన్నియునుగల్గి వర్తింపుచున్నవారు
కొయ్యలకాకళ్లు తీర్పులు చెయ్యగలరె ॥భూ.

సీ. తనవారుతలవంపు పనులుజేయసహించు పరులుజేసినతప్పు
పట్టఁజూచు, తనయింటిలోకాని పనికమ్మక్రోజూచు పొరి
గింటిపని రవ్వపరుపఁదలఁచు, తనపుత్రిజారవర్తన మాటు
పడఁజేయు పరులబిడ్డలరంకు బయలఁబెట్టు, తనకుచెల్లెలి
దొంగతనములోనసడంచు లాఁతివారైన హేళనమొనర్చు
యిట్టిదుర్మార్గులకు యమపట్టణమున
దీనికిఫలంబు తథ్యమైగానవచ్చు ॥భూ.

సీ. వ్యాఘ్రంబులేళ్లజంపక మళ్లిపోవునె పిల్లిమానునెకోడిపిల్లఁ
బట్ట, తోఁడేలుమేఁకలదునుమాడకుండునె పెనుఁబాముగప్ప
లదినకయున్నె, కొంగచాపలను గళుక్కనమ్రింగకుండునె
డేఁగగువ్వలనుపీడింపకున్నె, దుంతగుబ్బములను దొడఁకొట్ట
కయున్న కాకిగోరలఁదన్ని కరువకున్నె
ఖలుఁడుసజ్జనులకుఁ గీడుదలఁపకున్నె
కూడదనియెందఱన్న నీక్షోణియందు ॥భూ.

సీ. బాలుడంచును పోట్లపసరంబువసులునె గుడ్డివాఁడని కాట్ల
కుక్కజనునె, చూలింతరాలని తేలుమన్నించునె మునలిగో
వని కాకిముక్కులిడునె, ఫలవృక్షమని గదల్పక పోవునే
గాడ్పు భూసురుండని పులిప్రాజలిడునె, పలుకుచిల్కని పిల్లి
దలఁచి యూరకయున్నె యీనుచేనని మళ్లిమెద్దజునె
పరులబాధించు దుష్టవర్తనుఁడొకండు
సుజనునకుఁగీడు సేయంగఁజూడకున్నె ॥భూ.

సీ. కంటిలోపల పెద్దకాయ గాచినలాగు కడుపులోపలబల్లి
బొడిచినట్లు, నరములపై గొప్పకురుపు బుట్టినమాడ్కి
పెడతలనొకకంతె పెరిగినట్లు, కాలిలోపలకొల్లు గట్టిగా
దిగినట్టు పొట్టలోపలశూల బొడిచినట్లు, మూత్రరంధ్ర
ములోన ముల్లునాటినయట్లు గూబలోపలపుర్వుగొలికినట్లు
చెడుగుకొడుకొక్కరుఁడు బుట్టి చెడ్డపోని
వానితలిదండ్రులకు సే యావసుధయందు భూ.

సీ. పరిబలశత్రువుల శమ్ముముదెంచఁ బోలేదు బీదలఁబంపంగ
పెద్దమొకము, మెప్పించువారి నదేరాయనఁగ లేదు బుధు
లమార్గాన పెద్దపోట్లగిత్త, తన్నువచ్చినవారి దరిఁజేరఁ
గాలేదు సాధులపైకి విస్తారబలుఁడు, తనయిల్లుపుచ్చుకో
దలఁచువారికి మిత్రుఁడు పరులమాపఁగ బహూపాయవేత్త,
హరిహరాక్రియుక్తి పాపాత్ములవనిలోన
మన్నుచున్నారు యేమనివిన్నవింతు భూ.

సీ. వీరుపెద్దలటంచు వీరుబంధువులంచు వీరుసజ్జనులంచు వీరు
గురువు, లంచనువీరు ధర్మపాత్రములంచు వీరుయోగ్యు
లటంచు వీరుసుకవు, లంచనువీరులాచార్యులంచనువీరు
విద్వాంసులంచను వీరుసద్వ్యాపారులంచు, వీరుసదమలాత్ము
లటంచు వీరుపూజార్హ పరిచారులంచు
యింతకంటెయు మదిలోఁ దలంచఁబోదు
దుండగంబునవలుగాకి మొండికొయ్య భూ.

సీ. పులినిజంపగ నక్కపోతుగాసినలాగు జలధియీదఁగఁగుక్క
జరుగువగిది, గరుఁడుని గమనమీర్కట్టె పొంచినమాడ్కి
కొండపోరియఁగ గొర్రెతమరుకెత్తి, దంతితోఁ జెనగంగపం

తనోయునమాంశ్చన్యమభమడ్డగఁ బిల్లిమొగిరినట్లు, కాలసర్ప
ముమిఁగఁగకప్పచూచినరీతి దీపమార్పఁగఁ జూఁగదిరుగుభాతి
ధరణి నధమాధముండొక్క నరుఁడుకొఱ్ఱి
గొప్పవారలతో నెదురొడ్డఁ దలంచు భూ.

సీ. ధర్మంబువీసమంతయుఁదప్పగానాస్తి దానమన్నదికలలోన
నున్న. అర్థిపాలనమురవంతఁ గానగవట్టిసత్యవాక్యంబు లేశం
బు లేమి కారుణ్యభావంబుగోరంతయునుకల్గ శమదమానసక్తి
కొంచెముహాళికిక్కు, స్నానసంధ్యాద్య నుష్ఠానకర్మంబులెల్లఁజె
ప్పనైష్ఠవభక్తి తొఱిఁగజబ్బు
యిట్టిమూఢులఁబుట్టించినట్టి బహ్మ
ననఁగవలెఁగాక పిండ్రుఁబెట్టనుఁబసేమి భూ.

సీ. అన్యాయపకృతివాని కాధారభూతంబు దుర్బుద్ధివానికిఁదోఁ
డుపీడ, దారుణత్వమువాని తలపైకికేటంబు పరదూషణము
వానిపంటచేను, అన్యాయవృత్తిఁ బీఁడభ్యసించినవిద్య బం
ధువైరము వానిపట్టుకొమ్మ, పాపిశీహింసాకర్మ వానినిత్య
జపంబు పాపశీలమువాని పాలిసొమ్ము
యనుచులోకులు తన్నాఁడుకొనుచునుండ
బ్రతుకుమనుజునికన్న గార్దభము మేలు, భూ.

సీ. మహితోపకార ధర్మము వహించదుగాని యసహాయుశూ
రుఁడన్యాయపకృతికి, సముచితస్మృతిశాస్త్రచర్చ సేయుఁడుగా
ని మహాక్షవాదములకు మొనటిచెయ్యి, పుణ్యకార్యారంభ
బుద్ధిగాంచఁడుగాని పాపకర్మకు మతిస్థాపకుండు, పరలోక
చింతఁదప్పఁడుగాని పాపిశీహింసా కర్మయందు నిష్ఠాగరిష్ఠుఁ
డనుచుభూజనులెల్లు దన్నాఁడుకొనఁగ

నుందుమనుజుండు జీవన్మృతుండుగాఁడె భూ.

సీ. భృఘుశౌర్యమున్నఁ జూపింపఁగావలె శత్రుసేనల పైకి వేంచే
యునాఁడు, శబ్దవిద్యయున్న వాదింపఁగావలె మహారాజ
ధీర సభాంతరాళమునను, వరకవిత్వంబున్న బ్రకటింపవలె
దోషకారి మూర్ఖులదిట్టఁగాలమందు, అమితధైర్యంబు
న్ననగుపింపవలె మహాఘనవిపద్దశ ప్రాప్తకాలమందు
నగుపరచకున్న చచ్చుపీనుఁగులుఁగాక
వీరులోకపూజ్యులా పృథివీస్థలమున భూ.

సీ. జారుఁడై దుష్టప్రచారుఁడై పాపవిచారుఁడై బహుకురాచా
రుఁడగుచు, హీనుఁడై మూర్ఖసంతానుఁడై త్యక్తాభిమా
నుఁడై నిరతాపరిమానుఁడగుచు, దుష్టుఁడై సజ్జనకష్టుఁడై
కోపసందష్టుఁడై నిజకులభ్రష్టుఁడగుచు, క్రోధియై బంధు
విరోధియై బహుజనబాధియై బుధమానో వ్యాధియగుచు
బరగుచున్నట్టి నిర్భాగ్యనరుఁడుతనదు
పొట్టయిక్కడయుగుసె యూపయనిగాక భూ.

సీ. నేతినందలము పైకెక్కించినను క్రిందికురుకిడిఘాల్ల దు
రుకున్నె, పిల్లినిగద్దియఁబెట్టి పూజించిన నుచ్ఛిష్టభక్షణం
బుమఁగఁగలదె, బలుచక్కెరల యుక్కెరలఁగాచి పెంచిన
కాకరకాయలు నుపుమాయఁగలఁగకున్నె, దున్నపోతుకు వెన్ని
వన్నెలు పెద్దిన బురదగోతులలోనఁ బొరలకున్నె
నీచమనుజుని బుధులుమన్నించిపేర
పిలిచినమునాని గుణము జూపింపకున్న భూ.

సీ. [illegible] నమాత్రమధ్యుల రొస గనిపాఁడు నోరులకల్లుక్కి దుఃఖ
ము దువాఁడు, సంతతదుర్గ మూచాయుఁడై దగువాఁడు వరు

లబాధించఁ బొల్పఁడెడువాఁడు, తమ్ములఁ జెరుప యత్నము
దలంచెడువాఁడు బుధులతో వైరంబుఁ బూనువాఁడు, పదు
గురుకాదన్న పనులుజేసెటివాఁడు పరధనంబుల కాసపడెడు

సుకవిజనములతోఁ బోరఁజూచువాఁడు (వాఁడు
దుర్గతిని జెందు నిహపరదూరుఁడగుచు భూ.

సీ. పరువుప్రాజ్ఞ జను పౌరుషమణగారు కులము గోదావరి కూల
జరుగు, మహిమమర్యాదలు మంటలోఁ గలియును చదువులు
సంధ్యలు చట్టువారు, ప్రజ్ఞలు బుద్ధులు పరలోక మేగును గొ
ప్పలు కీర్తులు తుప్పలెక్కు, ధర్మమార్గము నీతి నిర్మూలమై
యుండు సకలప్రతిష్ఠలు సన్నగిల్లు

వంశమందు ననేక పాపవర్తనుండు
బుట్టుటను జేసి బుధులకీ భూమియందు భూ.

సీ. గడియలోపల పెక్కు కల్లలాడఁగవచ్చు నాడినమాట లేద
నఁగవచ్చు, అప్పులు మెగదొబ్బి చెప్పకొమ్మనవచ్చు చుట్ట
లచులుకఁగాఁజూడవచ్చు, తనవారసకబాధలఁ బెట్టగావచ్చు
మిత్రఘాతుకవృత్తి మెలఁగవచ్చు, యొరులకొంపలు మా
పనూహాసేయఁగవచ్చు తనయులనైన బోఁదరమువచ్చు

గాని యమలోక బాధయొక్కటియుఁ గడువ
కఠినచిత్తులకది చేత గాదుసుమ్ము భూ.

సీ. వ్రాసినవ్రాఁతఁ దా వ్రాయలేదనవచ్చు తప్పుజేసుకులోన
దాచవచ్చు, నీతిఁ దెల్పఁగఁబోతె బూతులాడఁగవచ్చు పెద్ద
లుకాదన్న బెనఁగవచ్చు, యింటికేగినవారి నెదిరికొట్టఁగవ
చ్చు కానికూటికి వడిగట్టవచ్చు, పలుగుకొయ్యలమాట
పాటిసేయఁగవచ్చు బుధులవాక్యము త్రోసిపుచ్చవచ్చు

గానికూఁతురులు యమభటఘనగదాభి
హతుల బాల్గూలకయుండ శక్యంబెగనదు భూ.

సీ. తల్లిబంచెలమారి తండ్రియప్పులముచ్చు జ్ఞాతిబహుద్వేషి
భ్రాతకోపి, మరదలుబహుచండి మామగారవివేకి యత్త
దుర్గుణగణాయుతస్వభావ, మరిదితంత్రగొట్టుమనసి కోడలు
మందు భార్యగయ్యాళి నిర్భాగ్యులాలు, చెల్లెలుగడుదొం
గయల్లుఁడు కూళపుత్రుఁడు దుష్టయుండు
కూఁతురుపిశాళి. అందరికి పెద్దసాధ్యగ్రాడరయాతాను
యట్టిపురుషాధముని జన్మమెందుకొఱకు భూ.

సీ. కన్నగానికి జూదగాఁడుమిత్రుఁడు మద్యపానవృత్తికి కుల
భ్రష్టగురువు, పరమలోభికి మలభషకుండధిపతి గుణహీను
నకుపల్లుకొయ్యతంత్రి, ధర్మశూన్యునకు కృతఘ్నుండుచు
ట్టంబు మొండివానికిదుష్టయుండుకొడుకు, కర్మబాహ్యున
కు సంకరకులుంపాప్పుంను దొంగముండకు లంజతోడునీడ
యగునసనోన్యసంబంధమమరియున్న
యట్టివారలెసిరి గాంచిరిక్షరిత్రి భూ.

సీ. తండ్రిదూషించి పెద్దలనుతింపఁగనేల తమ్ములఁజెరిపిసద్ధర్మ
మేల, తల్లినివన్ని బాంధవపూజనఁబేల మిత్రునివిడిచి పై
మేళ్లవేల, గురునినిందించి భూసురులవేడఁగనేల బిడ్డనమ్మి
మొకంద్రబెంచనేల, యాశ్రితునటుదోలి యర్థరక్షణమేల
పెనిమిటిదిట్టు దైవనుతియేల
మెఱుఁగనేరని మూఢులకేమిచెప్ప
తెలియబడవచ్చు యమసభాస్థలమువందు భూ.

సీ. ఊళ్లుదోచుకు రాతిగుళ్లుగట్టఁగనేల యిళ్లుబుచ్చుకు తోటలే

యనేల, పశ్రిజలఁబోసించి ధర్మము సేయఁగా నేల దాప్లగొట్టి
సువర్ణదాన మేల, మాన్యముల్ కబళించి మఖము సేయఁగ
నేల సాధులఁజెరిపి పైశాంతు లేల, బంధులసొమ్ముహరించి
భూరియివ్వఁగ నేల పురములుగూల్చి గోపురములేల
యిందుకుఫలంబు దేహాంతమందెతమకు
నెఱుక బడుగాక కూళలకేల చెప్ప భూ.

సీ. బురదగోతులలోన బొరలాడునంతకు సారచందనగంధచ
ర్చ మేల, పరగళ్లవెంబడి దిరుగుగాడిదికి విశాలమందిర ని
వాసంబులేల, బయలుపుల్లెలునాకి బ్రతికెడుకుక్కకు స
రసాన్న భక్ష్య భక్షణములేల, యడవుల చెట్టెక్కి యాడుకో
తికిరత్న సౌధాగ్రసీమ సంచారమేల
మూర్ఖజనునకు సతతప్రమోదకరణ
సాధుసజ్జనగోష్ఠి ప్రసంగమేల భూ.

సీ. పదుగురుమెచ్చి శాబాసునన్నదిమాట నడిమార్గంబుల జి
క్కనడిసమీాలు, వ్యాఘ్రసింహముల నుక్కణగించునది వే
ట యాఖాఫలోత్కృగమైనతోట, నిండుగాబహు జనులుం
డునదేపేట యిల్లాలుగల్గుట యింటితేట, పరులచే సాధింప
బడకయున్నదెకోట వడినందినడచు చున్నదియ బాట
విన్న వారికి హృద్యమైయున్నపాట
కన్న వారికిఁ బ్రీతిమైయున్ననాట భూ.

సీ. కలిమెంతగలిగిన దొలఁగ వాపత్తులు తమరెన్ని విధముల దఁ
న్నుకొన్న, తపమెంతగలిగిన తప్పదుకర్మంబు తోచకతమ
రెంత దుఃఖపడిన, చదువెంతగలిగిన వదలదుదారిద్ర్యమూ
రకె తమరెన్ని యూళ్లుజనిన, బలమెంతగలిగిన బాయదువ్యా

ధులు తమయమెన్నో యుపాయములనున్న
యనుభవంబులు దప్పించుకొనఁగ శక్తి
గల్గునే స్వామి నీయనుగ్రహముదక్క భూ.

సీ. కలిమెంతయున్న బీదలఁ దెప్పగావద్దు విద్యయెంతున్న గర్వింపవలదు, ధనమెంతయున్న మత్తతవహింపగవద్దు దొరతనంబెంతున్న త్రుళ్లవద్దు, వీర్యంబదెంతున్న విఱ్ఱవీఁగవద్దు తపమెంతయున్న క్రోధంబువలదు, బలమెంతయున్న దుర్బలుననెంతనవద్దు పరీక్షలెన్నున్నఁ జెప్పంగవలదు
సాటిఁజెప్పినయీ మాటపాటిజేసి
యున్నమనుజులుబహు కీర్తినొందఁగలరు భూ.

సీ. పరవంచనాబుద్ధి పాటిసేయగవద్దు విబుధులతో గోష్ఠివిడువవద్దు, యుపకారికపకార మూహసేయఁగవద్దు అన్యులనిందోక్తులాడవద్దు. పెద్దలుతగవుజెప్పిన ద్రోహముగావద్దు పరుల బాగును చింతపడగవద్దు, పాపకార్యాలను చేపట్టియుండగవద్దు శివవిష్ణు దూషణల్ చేయవద్దు
యిదియెఱుంగని కూళలకేల చెప్ప
తెలియఁబడవచ్చు యనుసభాస్థలమునందు భూ.

సీ. ఆత్మకన్యావిక్రయము సేయుకునకు మహాదూషకుండగు కూతు దుండువలఁప, పదయుగప్రాళనా భావభోజికి దురాచారుఁడైదగు శిరస్సన్నపరతుఁడు, విప్రవర్గక్షేత్రవిత్తహారికి యపరాధియౌన గ్రహారపరిదాత, సతతసంధ్యాకర్మ నంత్యక్తునకు మహాశకుఁడునౌ యజ్ఞధీప్రాపయుండు
యహహ యీకలికాల మాహాత్మ్యమరయ
వింతయైదోచఁగద ధరాభ్యంతరమున భూ.

సీ. రణభీరువునకు దారుణభయ్యంబై తోఁచు పరిబలసంగ్రామవ
ర్తనుండు, ననృతభాషికి నసహ్యాలాపుఁడై యుండు ఘనత
రసత్యవాక్యపరితుండు, జడమానసునకు పేరి బుడిగాయవ
లెనుండు సరసశ్లోకోక్తిపరిసంగశాలి, పాపకారికిదుష్ట భావ
నుఁడై దగు పుణ్యకార్యారంభ బుద్ధిచరితుఁడ
హాహాయీయుగధర్మంబు లరయదరమె
యిట్టివిషమతులై సుజనులనెన్నుచుందురి భూ.

సీ. చందనగంధంబు చర్చసేయుటదొడ్డ బురదదాల్పదె దున్న
పోతుమేన, బంగరుతగటిదుప్పటి గప్పగాప్పనె గంగిరెద్దు
కు లేదె రంగుబొంత, రమణీయ రత్నహారముఁదాల్పరొయొకనీ
టవేసకానికి చెవివింతపేస్లు, ఘనతరంబగుసొమ్ము గణియిం
చపరిభాగి వారకాంతకు లేదె భూరిధనము
వైభవంబునకివిగావు వరుసలరయ
అమితదానయశః పరితాపములుగాని భూ.

సీ. కన్నబిడ్డలఁజాపగణగఁజూచినయది తల్లిగాదొకవిషవల్లిగా
ని, తలిదండ్రులకు హానిఁ గలుగజేసినవాఁడు కొడుకుగాఁడొక
పెద్దపడుకుగాని, తనయులనందంద దరమికొట్టెడువాఁడు
తాతగాఁడొక యమదూతగాని, తమ్ములఁజెరుప యత్నము
జేసెడివాఁడు యన్నగాఁడొక మోటుదున్నగాని
తినదుదాయాదులను బ్రోవదలఁపజేని
నరుఁడుగాఁడతఁడు వానరుఁడుగాని భూ.

సీ. కాయంబుమృదుగతి కంకణియొరుగునే పుష్పవాసనచీడ పు
ర్వుఁగనునె, పాయసరుచి తెడ్డు బద్దగ్రహించునె తేనటీవిని
క్తి తెలియఁగలఁడె, పానచందనగంధ సౌరభ్య మెఱుగునె

సూత్రింబుమాత్రికే శుద్ధిగన్ననె, జలము మాహాత్మ్యంబు
దెలియనేర్చునె కప్ప అడవియోషధి సత్యమరయగలదె
తులువమానిసి పెద్దలగలిసియున్న
గాని వారిగుణంబులు గాంచగలఁడె భూ.

సీ. ఎలుకలఁజంపి పిల్లులకుఁ బెట్టించి గువ్వలమనుమాడి సాళ్వ
ములకొసఁగి, కప్పలబట్టి నీరుక్కట్టెలకొప్పించి లేళ్లఖండిం
చి తోఁడేళ్లకిచ్చిఁ, బలుదువ్వాలనుద్రుంచి పులులముందటఁ
బెట్టి బక్కల నక్కలపాలుచేసి, ఫలవృక్షవనము కట్టెల
క్రిందజారిచ్చి పొట్టచేలొక్కసి యాఁబోతుమేసి
నట్టితమవంటి ధర్మాత్ము లవనిలోన
గలరెయని మాటకొయ్యాలుఁ బలుకుచుంద్రు భూ.

సీ. గడుపిశాచముకీతి నెడపక భక్షించి గాడ్దసూకరముల్లఁ గ
డుపుపెంచి, గాడిదెచికిలించు గతిఁ వళ్లికించి గొప్పమూఁ
బోతులాగున మదించి, ముదికోఁతిలాగున మొకముబిడా
యించి వరఁడుపోలికె యిక్కువలుగపించి, దున్నచొప్పున
పెద్దపిన్నలఁ దోలగించి తలపుచ్చుకుశునకంబు గతిచరించి
మించితాఁబెద్దసంపు గర్వించియున్న
హీనునకు గీర్తిగల్గునా యెంచిచూడ భూ.

సీ. కౌటిల్యమెక్కువ కార్పణ్యమధికంబు మాత్సర్యమురవు
దుర్మదముఁ తరుచు, కోపంబుగాటంబు క్రూరత్వము ఘ
నంబు గర్వంబులావు ముష్కరతదొడ్డ, దారుణత్వము
పెల్లు దౌర్జన్యమతిగొప్ప జారత్వమెచ్చు దౌష్ట్యంబు పెక్కు
చాంచల్యగుణము విస్తారంబు చాపల్యమతిమాత్ర మన్యా
యగతిసమృద్ధి

గలిగివర్తించు పాపచిత్తులుహాసించి
మెగ్గులెన్నుదు రార్యులఁసిగ్గుమాని భూ.

సీ. ననమలస్తుత్య వంశమునకు దౌర్జన్యకారి హీనుని బెద్దగాన మర్చి, సంతతసాధు నిశ్చలపుణ్యావర్తికిఁ బలుగుగ జూ్యలిని భాగ్యఁగూర్చి, బహుధర్మకీర్తి తత్పరున కుదుర్ణయాకరుమూర్ఖుఁ దనయునిగానొనర్చి, నగసౌందర్య లక్షణకళావతికి ముష్కరకురూపుని భర్తగాఁగుదిర్చి
అబ్జభవుఁడు తదీయపూజ్యత్వ మెల్లఁ
బనికిరానియ్యడవి యేమిపాపమొక్కొ భూ.

సీ. కొండంతవిత్తంబుఁ గూడఁబెట్టిననేమి దానహీనుండైన మానవుండు, నిఖలవిద్యాభ్యాసనిపుణుఁడైననునేమియమిత దుర్గర్వాంధుఁడైన మనుజుఁ, డుకుతరసంపత్తుఁగాదవిియుండిన నేమిదీనరక్షాశూన్యుఁడైన జనుఁడు, బహుకాలమాయుఁవుబడసియుండిననేమి యపకీర్తిభాజనుండైననరుఁడు
యిట్టివారల గొప్పలనెన్నుచున్న
పురుషునవివేక మెంతనిఁబొగఁడవచ్చు భూ.

సీ. చతురంగబల సముద్ధతినిగాంచిననేమి యూనన్నరక్ష సేయని నికృష్టుఁ, డిద్ధరాతలమంతి నేలుచుండిననేమిబుధులఁబోషింపని మూర్ఖచిత్తుఁ, డన్యదేశంబులు నాక్రమించిననేమి వసిష్ఠమూర్తి శాపిఁ బోవనిఖలుండు, బిరుదుటెక్కెంబులు పెక్కు పూనిననేమి శరణాగతులను బెంచనికురాత్ముఁ
డిట్టివారల సౌభాగ్యమెందుకొఱకు
వీరిఁగొనియాడఁ బోదవసామ్మరిగాని భూ.

సీ. ప్రభువాజ్ఞకొలఁదియే ప్రజలమర్యాదలు వటిశిక్షకొలఁది

యే సతిగుణమ్ము, భాగ్యంబు కొలంది యే బంధుసన్మానంబు
తిండికొలంది యే దేహపుష్టి, మాటతీర్పుకొలంది కూతుమన
డవళ్లు నేలమంచికొలంది చేలపంట, గురుబోధనాప్రౌఢి కొ
లంది శిష్యుల తెల్వి తండ్రిపెత్తికొలంది తనయుప్రవృత్తి
గాని యెక్కువ తృణమంత గలుఁగఁబోదు
తోఁచకూరకె చింతించి దుఃఖపడిన భూ.

సీ. తిండిపోతుకుఁ గూటికుండయందునె భ్రాంతి దురితాత్మునకు
గురుద్రోహచింత, కామాతురునకన్య కాంతారతాసక్తి
పలుగుకొయ్యకుఁ గానిపనులతెలఁపు, పాపకారికి సజ్జనాపకా
రవిచార మతిహీనగుణికి నీచానురక్తి, కుమ్రరచిత్తునకు స
ద్గోష్ఠిజనద్వేష మతిధనాకాంక్షికన్యాయబుద్ధి
బాయ వెప్పుడు వారలపాలికర్మ
మెట్టిదియొ కాని యెఱుఁగరాదెవరికైన భూ.

సీ. దుష్టబుద్ధిబలుఁడైనఁ దొలఁగును సంపత్తి కృపణత్వమొదవినఁ గీ
ర్తి మళ్లు, నన్యాయమెచ్చిన నధికారమూఁడును మదముదట్టి
నఁజను మార్దవంబు, జారత్వమెచ్చిన సన్నగిల్లు పవిత్రత కు
టిలత్వమురుదైన గొప్పచెడును, గర్వంబు తరుచైన గౌరవం
బుఁ దొలంగు దరిద్రాస పెల్లైన ధర్మముడుగు
యివి యెఱుంగక వర్తించు హీనజనులు
పనికిరాకుందురు గడ్డిపరకకైన భూ,

సీ. పరిభవుమర్ణయుఁడైన పరిజలు జేసిన కర్త పతిపరకుండైన
భార్యకర్త, అర్థాభికుఁడు లోభియైన సద్గులకర్త కరణము
చెడుగైన కాపుకర్త, తండ్రికుపుత్రుఁడైన తనయవర్గము

కర్మ తల్లినిర్దయురాలైన పిల్లకర్మ, క్షితిచిక్కఁజేరినచేని
యాతనికర్మ కుటిలుఁడైననరుండు కులముకర్మ
గానివారలదుమ్మర్మ గామతలఁప
మెఱుఁగనేరక వారి నొగ్గన్నరాదు భూ.

సీ. కవిజనంబుల కుపద్రవముఁ దల్పుటముప్పు బలవంతుతో
వైరపడుటముప్పు, దేశాధిపతిని నిందించఁ బూనుటముప్పు
గ్రామాధికారితోఁ గక్షముప్పు, చెడి చుట్టమింటికిఁ జేరఁబోవు
టముప్పు చెడుగులతోఁ బొందు చేతముప్పు, భార్యకుఁ జనువి
చ్చి పాటిసేయుటముప్పు పదిమందికాదన్న పనులుముప్పు
మొండికొయ్యలమాట నమ్మకొనిబుధులు
పాడుతంటాల పనికడ్డపడుటముప్పు భూ.

సీ. పరమమూర్ఖుండైన సరసాగ్రగణ్యుండు శుద్ధజడుండైన
బుద్ధిశాలి, వంకరకులుఁడైన సంపూజనార్హుండు యవివేకి
యైన ప్రజ్ఞాన్వితుండు, గడుపందయైన పరాక్రమశౌర్యధు
ర్యుండు మలభక్షకుండైన మాన్యగుణుఁడు, పరమభావ
ణుఁడైన బహువాక్యచతురుండు ధర్మశూన్యుండైన తగవు
యనుచుబొగడిక గాంతురీయవనియెంత (పెద్ద
హీనులైనను వ్యవహారకుశాలియున్న భూ.

సీ. సాహసౌదార్య పౌరుషశాలియాతఁడు పావనవంశసంభవుఁ
డతండు, నిఖిలవిద్యాభ్యాస నిపుణుఁడాతఁడు మహాదానక
ళాధురంధరుఁడతండు, అంచిత చతురుపాయజ్ఞుఁ డాతఁడు
బుద్ధికుశలుఁడాతఁడు పూజ్యగుణుఁడతండు, సదమలకీర్తి వి
స్తారుఁడాతఁడు భవ్యసరససౌందర్య లక్షణుఁడతండు
మెఱ్ఱసిద్ధాత్రిఁ బదివల్లెలేలుచుండు

నలుఁడు సర్వజనోత్తముండనఁగఁబరగు భూ.

సీ. కుక్షింభరుని బుధరక్షావరుండంచు నతినికృష్టుని మహాత్యా
గియనుచు, బహుబీజసంభవుఁ బరమపావనుఁడంచుఁ జంచ
లాత్ముని ధైర్యశాలియంచు, దౌర్జన్యకారిని ధార్మికోత్త
ముఁడంచుఁ గఠినచిత్తుని దయాకరుఁడటంచు, జారకర్మనిప
రదారవర్జితుఁడంచు, నుత్తమూఢుని శాస్త్రవేత్తయంచుఁ
గవులుకక్కూర్తి చేతను గడుపుకొఱకు
సన్నుతింతురు మదిలో విచారపడక భూ.

సీ. పండితశ్రేణికిఁ బ్రబలమాత్సర్యంబు ఘనకవీంద్రులకు యా
చనగుణంబు, భాగ్యవంతులకు వైభవమదోద్రేకంబు స
త్కులోద్భవులకు జారవృత్తి, ధరణీసురులకు సత్కర్మశాస్త్రప్ర
వేశిత విద్యాధికులకు దుర్వినయగరిమ, నరనాథులకు నీచ
పురుషసాంగత్యంబు తాపసోత్తములకు, దామసంబు
నలువగల్పించెనేని తన్మహిమంబొగడఁ
దరమెయెవ్వారికైన యిద్ధాత్రియందు భూ.

సీ. కలిపురుషప్రీతి కాసులైదగుమాట పసులగాపరులు భూపా
లురైరి, వెసుగుఁగొంటులకెల్ల బోడమినగడుతోత్తుకొడుకు
లుద్యోగస్థులైరి గురుతుదనర, జారచోరులు దురాచారులన్యా
యపరిచారులు ప్రబలులై గెరుచుండిరి, మాలలుతమ్ముగొల్ల
మంగళ్లనంబులు బలువెజ్ఞులైరి భూతలమునందు
నోరయీయుగధర్మంబు లరయమదికి
విస్మయకరంబులై గనుపించుచుండె భూ.

సీ. పంచపురుషోత్తమ్ము పనులు వెక్కునరించి పలుమరుపరుష
భావలువచించి, పూటపూటకు మాంసపుంజముల్ కబళిం

చిలకనపై భవమున మత్తతవహించి, వలుకొంటెలను బిడ్డల
జేసిమన్నించి బుధసంగతి కనహ్యబుద్ధిగాంచి, అన్యాయ
మున విత్తసూర్జనఁగాపించి పెల్లుగాఁదిండిచేయొల్లఁబెంచి
యుంచుకింగాయు సద్వృత్తి యెఱుఁగనట్టి
హీనునకుఁజారుమనుము గద్దెయెంచిచూడ భూ.

సీ. అంగడంగడ బిచ్చమడిగి వేనల్ వేసి జాబులుదెచ్చి పైజా
ర్లుబట్టి, బజార్లుదుడిచి సవారిలుమోసి గుర్రాలమేపియు
గుడిరాళ్లుద్రివ్వి, పొగచుట్టలంబీల్చి గంపుచానలయిళ్ల
కావలియుండి యెఱుకసెప్పి, పశువులగాసి తెప్పలుదీసి ముం
డలదార్చి లంజెలతుఁబాదంబులొత్తి
పాట్లఁబడిమీఁద ఘోరమైన దుధర్మ
నీతిమార్గంబు నడువగానేరగలఁడె భూ.

సీ. పరిజలసందటబాధ పడుచుఁ గైకొట్టి యాచకాళుల దిట్టియు
వలగొట్టి, సరసమహాకవీశ్వరుల కొగ్గులుగొట్టి కొంటెల
నలుగురఁగూడగట్టి, పూర్వపరిజనులు భూమిలోనికిపట్టి
పండితోత్తముల రాకుండఁబట్టి, బీదలు మనవిదెల్పిన మా
ర్గము ముట్టి పరిబలసంపత్తి గర్వమునఁదొట్టి
నట్టికూరిరన్నపాలుఁడు గిట్టిదనము
దిట్టముగ భవ్యకీర్తిచే పట్టఁగలఁడె భూ.

సీ. పలుగుగయ్యాళి దెబ్బలగండుపలుగాడి మాలుగఁబోతు
బల్మాయలేడి, పిశినిగొట్టుపిసిని పెంకెబొంకులపుట్టచెడు
గు నిక్కులయిక్క చెనఁటిపాపము, టకుటాజుకల్లరి టాటో
టుగడుమోట బండెలపుట్టలుయుందగత్తె, రంకులరాట్టంబు
రవ్వలమారి తంటాకోరు రంకులరావుముచ్చు

యిట్టి బేగ్రంపు పెండ్లాము నేలుచున్న
నరునిదౌర్భాగ్యదశ యెన్న నొరులవశమె భూ.

సీ. దానధర్మనదరావి హీనమానసురాలు సకలమాయా వా
దజన్మురాలు, గుణతరా వేశ మద్గుణ గణాన్వితురాలు బ
హుజనోపద్రవ సహితురాలు, భూతభేతాళ ప్రభూతభీక
రురాలు సతతాన్యనిందా విచారురాలు, భూరికోపవికార
భావదాయురాలు పరజనద్రవ్యా పహారణురాలు
యెన్నిటువంటి పెండ్లాము నేలుచున్న
పురుషుని యభాగ్యమెంతని బొగడవచ్చు భూ.

సీ. తలుకుమిటారి పూవింబతు చేతికటారి బంగరుబొమ్మ క
ప్రంపుదిమ్మ, యన్నులతలమిన్న చిన్నిసంపెంగగున్న గో
ములనడుదీవి గుజ్జుమావి, వన్నెలదొంతి మవ్వంపుపువ్వుల
బంతి రతనాలతేట నరాలమూట, పండువెన్నెలసొరు బటు
మానికపుతీరు వలపులమొక్క మేల్ తలుపుచుక్క
యనగ నగియున్న చెలిగూడియలరుచున్న
పురుషునియదృష్ట మెంతనిబొగడవచ్చు భూ.

సీ. గమగమవంచు చక్కనిమల్లెపూచెండు తమ్మిర్నాల్గొమ్మ
చే నెమ్మ్రపండు, నిగనిగలాడు బల్ సొగసు కల్వసరంబు
రంగారు బంగారు నొంగిరంబు, చకచకలీను మానికెపుతీ
రు సలాకనీటొవ్వు నవ్వుపన్నీటివాక, మిలమిల మెఱయు
క్రొమ్మించుమించులతీరు తలతెలల్ యూపు ముత్యాలకోవ
యెన్నయిటువంటి లే యన్నుమిన్న దొరకు
మున్ను నిన్నునుతుల్ గొన్నయన్నరునకు భూ.

సీ. చిరతరసౌభాగ్య గరిమపార్వతిఁగోలి వరభోగములశచీ త

రుణిబోలి, బహుతరోత్కృష్ట సంపదనిందిరనుబోలి చతుర
మంజూక్తి భారతినిబోలి, రూపవిభ్రమ కళాగూఢినిరతిబో
లి సంతతక్షమను భూకాంతబోలి, భూరిపాతివ్రత్యమున న
రుంధతింబోలి ఖ్యాతిసంతానాప్తి నదితింబోలి
చెలఁగుచున్నట్టి యిల్లాలుగలిగెనేని
పురుషమణి పుణ్యమెంతని పొగడవచ్చు భూ.

సీ. సుదతులమురి పెంపు సొలపుపాటలకును నవబోండ్లచిన్నారి
నగవులకును, మగువలగడితంపు సొగసుచెవులకును యు
విదలగదువింత యొప్పులకును, చిలుకలకొలికుల చిన్నెవ
న్నెలకును నతివలదగ్గ యొయ్యారములకు, మెలతలనీటూకు
మేలుకోపులకును చెలియలబలితంపు చెలువములకు
బలునిరాబారి పెద్దలేవలసిత్రొల్లి
జిక్కిరనివించు యొదులకుఁజెప్పనేల భూ.

సీ. భామలచెలువంపు మోముఁదమ్ములకును నబలలేజెక్కు
టద్దములకు, కాంతలసిబ్బెంపుఁ గిబ్బిగుబ్బలకును నంగనా
మణుల నూగారులకును, కలకంఠకంఠుల కమ్మవాతెఱలకు
సుందరాంగుల వాలుఁజూపులకును, పల్లవపాణుల మెల్లని
డలకు మందయానలముద్దు మాటలకును
గాంచిపులకించి ధృతిసంచలించకుండ
నిలువఁగాశక్యమౌనె యానలువకైన భూ.

సీ. ఒకమారువాసంత పికవధూకాకలీధ్వనిఁదృక్కంఠ నా
దములమించి, యొకమారునిర్మల పరికేళిశరశ్చంద్ర చం
ద్రికా రుచిరహాసములనెరపి, యొకమారునిశితదర్పక ధను
ర్జ్యాగుణముకి శింజాలనిభకటకముల నించి, యొకమారురత్న

కందుకచారు కుచయుగకాంతు లొక్కించుక గానుపించి
తరుణులెంతటి ధీరుల ధైర్యమెల్లఁ
జూరగొందురు కన్నెత్తి జూచిరేని భూ.

సీ. ఒకమారు కెమ్మోవి యొరపు రాణింపంగ మాటిమీటఁగ
చిన్నిపాటపాడి, యొకమారుఁ గుబ్బల యుబ్బు నసడలిన ప
యిటమెల్లనె పొందుపడఁగఁ దిద్ది, యొకమారు గడితంపు టొ
య్యారములు దోఁపఁ గిలకిలనగుచు నవ్వులనుఁ జొక్కి, యొ
కమారు తేనియ లుట్టిపడ్డటువలె కిలిబిలిముద్దు పలుకులవఁ
చెలియ లిక్కి పురుషుల చిత్తములను (నర్చి
గరుగ జేతురు భృత్యులు గాఁగ తమకు భూ.

సీ. అన్నదమ్ములు కర్మనని మొత్తుకొందురు అక్కచెల్లెండ్రు
పోయనుమనుండ్రు, చుట్టాలు పదుగురు చుల్కఁగాఁ జూతు
రుతల్లిలో లోపల ద్రుళ్ళుచుండు, జ్ఞాతివారలు చాల చప్పట్లు
గొట్టుదురు వదినెగారలు దెప్పి గదుముచుండ్రు, యిరుగుపొ
రుగుల వారు యిండ్ల కురానీరు పెండ్లిండ్లకైనను బిలువరె
కిరిపాకీదాంగ తనమెంత చెడ్డదప్ప (వరు
మెంచఁగా నాడుదానికి యేది లేదు భూ.

సీ. తలక్రిందుగాను వేదముఁ జెప్పఁగావచ్చు బహుమంత్రసి
ద్ధులఁ బడయవచ్చు, సకలశాస్త్రములు ప్రసంగించగావ
చ్చు తీర్థయాత్రలకుఁ దిరుగవచ్చు, సతతోపవాసనిష్ఠ
లఁ గాంచగావచ్చు సర్వపురాణముల్ చదువవచ్చు, నృత్యగీ
తాదులన్నియు నేరఁగావచ్చు నఖిలగారుడవిద్య లాడవచ్చు
గాని దారిద్ర్యభాధ యొక్కటి యుఁగదువ
శక్తిఁ గలుఁగదు యేలాటి జనునికైన భూ.

సీ. క్షితినాథుచేత తాజీవ మెందఁగవచ్చు బుధులచే మన్నన
బొందవచ్చు, జనులలో బహు యోగ్యుఁడను పించుకొనవ
చ్చు బుధులలోపలఁ గొప్పఁబొందవచ్చు, జ్ఞాతులచే మహా
స్త్రణముఁ జెందఁగవచ్చు కులములోఁ బెద్దయై వెలఁగవచ్చుఁ
బరులచేఁ బాదముల్ పట్టించుకొనవచ్చు వీరులలో ఖ్యాతి వె
నవనిలోపల యెట్టివాఁడైనగాని (లయవచ్చు
యుంచితంబుగ పడకానుఁబ్బియున్న భూ.

సీ. ఉదయాస్త్రవయముల నొగిసద్రినవాని బలువరుకొం
డెముల్ బలుకువాని, సతతంబు పరుషభాషలు వచించెడి
వాని యన్యాయవర్తనుండైనవాని, బహుగకాస్వైరమైన
భార్యఁగూడనివాని మలినదాసీ క్రీడసలుపువాని, కొఱగా
నిసంకరకులుల గూడెడివాని కానికూళ్లకు వడిగట్టువాని
క్షితినియిటువంటి జనునిలక్ష్మికటాక్ష
మూనదరయఁగ యించుకంతైనగాని భూ.

సీ. తనుఁదాను నుతిఁజేసుకొనెఁడువాఁడొక మూర్ఖు వలదన్నప
నిసేయువాఁడు మూర్ఖు, పలుగు పెద్దామఁ జేపట్టువాఁడొ
కమూర్ఖు చాడిచెప్పఁగఁ బూనువాఁడు మూర్ఖు, తనకన్నఘ
నుఁడు లేడనెఁడు వాఁడొక మూర్ఖు వసితఁజను పిచ్చువాఁ
డు మూర్ఖు, కొఱఁగానివారల గూఁడువాఁడొక మూర్ఖు వ
లుగాకివలె పేరిలువాఁడు మూర్ఖు
దనరితనవాంఛ్రి జేసినతప్పపనికి
మోదమలరెఁడు వాఁడొక మూర్ఖు సుమ్ము భూ.

[illegible]ర్ణయోద్యోగికిఁ బూర్ణాయువదిసున్న కుటిలచిత్తునకు స
[illegible]స్తినున్న, పాపచిత్తునకుఁ బరమార్థమదిసున్న కూ[illegible]

తుచ్ఛనకు సాధుగుణముసున్న, సజ్జనద్వేషి కీశ్వరసహాయ
మొసున్న జ్ఞానహీనునకు మోక్షంబుసున్న, ధర్మహీనునకు
నుత్తమలోకగతిసున్న కామాంధునకుఁ బుణ్యకర్మసున్న
బహుదురాచారుఁడై బరఁగుచున్న
జనునకిద్ధరమా కటాక్షంబుసున్న భూ.

సీ. వచ్చినయపకీర్తి చచ్చినపోవదు తీర్చిపుచ్చఁగ నవ్వతీర
దేవుఁడు, చేసినకర్మంబు చెల్లదుకుడువక చావుదప్పదు
యొంతజపించియున్న, దేహాంతమునగాని తెలియవుదనపా
ట్లుజననిందకంటెనుచావుమంచి, దైవంబుతన్నుమాత్రమె
బ్రోచుచుండదు పదుగురుమాట తప్పదుధరిత్రి
యెంతబలువైనదొర నాశ్రయించియున్న
గలుగనేరదు భాగ్యహీనులకు మేలు భూ.

సీ. తనవారులావారని భేదమరయఁదు దివిరియాపదల నొం
దించుటకును, శత్రుమిత్రులయందు సమమైనబుద్ధిగాక్షిం
చుచుభంగించిఁజెరుపుటకును, ఉపకారినపకారి నొకరీతిఁగాఁ
జూచి గావించునెంతటి ఘోరమైన, గురువునుదైవ మేకో
భావమనుకొని దొడరిచేయును యొంతద్రోహమైన
అనుమసీతి జనులుతన్నాఁడుకొనఁగ
బ్రతుకుసమనుజుండు జీవచ్ఛవంబుగాఁడె భూ.

సీ. పెద్దలెవ్వరుపేరఁ బిలిచిమాటాడరు భార్యయెప్పుడు తూల
బలుకుచుండు, బంధువుల్ నలుగురు పాటించెయఁగఁబోరు
నవారలంత ఛీకొనుచుందురు, పరమార్థసాధ నోపా
కర్మమడంగు నిల్లునొళ్ళునుఁగూడ గుల్లయగును, అం
దినవార లందఱుతేలికబట్టి బల్ గెగ్గిలు గొట్టుచుం

తవనిలోపల జారత్వమరయహాని
యొంచిచూచిన బుధునికేది లేదు భూ.

౨. పితృమాతృలను మనః ప్రీతిగా మెలఁగుచు గురువులపై భక్తిఁ గుదురఁగొలిపి పెద్దలగని చాల ప్రేమపూరించుచు దీనులఁ బోషించి తెలివెఱింగి, బంధువిధేయుఁడై బహుజనమిత్రుఁడై సాధుసజ్జనగోష్ఠి సలుపుచుండి, పరకాంతలను మాతృభావంబుగాఁ జూచి సంతతధర్మప్రవర్తనుఁడగుచు
మెలఁగుచున్నట్టి వాఁడె పో ధరలవ భవద
ఖండ కారుణ్యమునకుఁ బాత్రుండు సుమ్ము
భూరిమహిమాస కొలంకపురనివాస
మదనగోపాల రాధికా హృదయలోల.

—ఆంధ్రభాషావిలాసిని—

—:0:—

ఇదియొక తెలుఁగు మాసపత్రిక,

పత్రికాధిపతి, కావ్యనిధి,

శ్రీ చలికాని లచ్చారావుగారు

ఇందు సుప్రసిద్ధకవులు రచించిన పద్యకావ్యములు, కావ్యములు, నాటకములు, శతకములు, పూర్వకవుల ప్రతగ్రంథములగు పురాణప్రభృతులు ప్రకటింపఁబడు చుండును.

సంవత్సరమునకు చందా 2—0—0 లు మాత్రమే.

———

వలయువారు, కార్యదర్శి,

ఆంధ్రభాషావిలాసినీ కార్యస్థానము

పిఠాపురంపో.

13494